భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

22, అక్టోబర్ 2026, గురువారం
భారత్ సమాచార్

# మెదక్ పోలీస్ శాఖలో ఏడుగురికి పదోన్నతులు



**భారత్ సమాచార్, మెదక్ జిల్లా:** మెదక్ జిల్లాలో పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఏడుగురు సిబ్బందికి పదోన్నతులు లభించాయి. ఈ సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా SP డి.వి. శ్రీనివాస రావు IPS పదోన్నతి పొందిన సిబ్బందికి ర్యాంక్ చిహ్నాలు అలంకరించి అభినందించారు. కొత్త హోదాలతో మరింత బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూచించారు.



జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తున్న షరీఫ్, రాజు, శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, వెంకయ్యలకు పదోన్నతులు లభించాయి. అలాగే టేక్మాల్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సంగయ్య, రామాయంపేట పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మల్లేశం అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లుగా (ASI) పదోన్నతి పొందారు.

ఈ సందర్భంగా జిల్లా SP డి.వి. శ్రీనివాస రావు IPS వారికి ర్యాంక్ చిహ్నాలు అలంకరించి శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి పొందిన సిబ్బంది తమ కొత్త హోదాలకు అనుగుణంగా విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.




ఈ సందర్భంగా SP మాట్లాడుతూ.. పదోన్నతి లభించడం ఉద్యోగ జీవితంలో ముఖ్యమైన ముందడుగు అని, అదే సమయంలో బాధ్యతలు కూడా పెరుగుతాయని తెలిపారు. పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు నాణ్యమైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. ప్రజల సమస్యల పట్ల బాధ్యతగా స్పందిస్తూ, వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని చెప్పారు.

పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగేలా ప్రతి ఒక్కరూ తమ విధులను నిబద్ధతతో నిర్వహించాలని SP సూచించారు. కొత్త బాధ్యతలను సమర్థవంతంగా

నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని పదోన్నతి పొందిన సిబ్బందికి అభినందనలు తెలిపారు.